నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 17 అక్టోబర్ 2023 పేజీలు 8


వందే సాధారణ రైలు ఇంజను

## సామాన్యుల కోసం
# వందే సాధారణ్ రైళ్లు..!

- రెండు ఇంజన్లతో శరవేగంగా పరుగులు
- మార్చి నాటికి పట్టాలపై వచ్చే అవకాశం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో**

వందే భారత్ రైళ్లను ప్రవేశ పెట్టి సంచలనం సృష్టించిన రైల్వే శాఖ మరో అడుగు ముందుకు వేసి ఈ సారి మరో అడుగు ముందుకు వేసి 'వందే సాధారణ్' పేర్లతో అనేక ప్రత్యేకతలతో కొత్త రైళ్లను రానున్న మార్చి నాటికి పట్టాలెక్కించే ప్రయత్నాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని ఇంజన్లు, కోచ్‌లను తయారు చేసిన రైల్వే శాఖ సాంకేతికపరమైన పరీక్షను సైతం విజయవంతంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. డబ్ల్యుఎపి 5 ఇంజన్లను వందే సాధారణ్ రైళ్లకు వినియోగించనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. అనేక ప్రత్యేకతలతో పట్టాలెక్కనున్న ఈ రైలుకు సంబంధించిన వివరాలు ఆసక్తికరంగా ఉన్నాయి.

ప్రస్తుతం తెలుపు, నీలం రంగులతో కలగలసిన వందేభారత్ రైళ్లు పట్టాలపై పరుగులు తీస్తున్నాయి. ఈ రైళ్లు పూర్తిగా ఎసీ కోచ్‌లతో తిరుగుతున్నాయి. అంతేగాక తక్కువ దూరంలోని నగరాలకు ఒకే రోజు వచ్చి వెళ్తున్నాయి. వీటి టికెట్ల ధర సామాన్య ప్రజలకు కాస్త దూరంలో ఉన్నాయన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. అయినా ఈ రైళ్లలో ప్రయాణీకుల రద్దీ రైల్వే అధికారులు ఊహించనంత నెలకొని ఉంది. దాంతో అనేక మార్గాల్లో వందే భారత్ రైళ్లను ప్రవేశ పెడుతున్నారు.

ఇదిలా ఉంటే వందే భారత్ రైళ్లు సంపన్నులకేనా అన్న ప్రశ్న తలెత్తింది. దీని కారణంగా సామాన్యుల కోసం వందే భారత్ రైళ్లను తీసుకురావాలని రైల్వే శాఖ ఆలోచనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వందే సాధారణ్ పేరుతో కాషాయ, నలుపు రంగులతో కూడిన పూర్తి నాన్ ఎసీ కోచ్‌లతో కూడిన రైళ్లను ప్రవేశ పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ రైళ్లకు వందే భారత్ రైళ్ల కోసం వాడుతున్న ఇంజన్లనే వాడనున్నారు. రెండు

మిగతా 2లో


కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న దృశ్యం

## కరువు ప్రకటన కోసం
# కదం తొక్కిన కామ్రేడ్లు

- కరువు సహాయక చర్యలు చేపట్టాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య
- కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి
- కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నం
- అడ్డుకున్న పోలీసులు

6లో


వినూత్న నిరసన

## మయూరంపై
# మల్లన్న వైభవం

- బ్రహ్మచారిణి అలంకారంలో భ్రమరాంబ దేవి
- అలరించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు
- నేడు అమ్మవారికి చంద్ర ఘంట అలంకారం..
- స్వామివారికి రావణవాహన సేవ

**శ్రీశైలం, మేజర్ న్యూస్:**




ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం అమ్మవారు బ్రహ్మచారిణీ అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా శ్రీస్వామిఅమ్మవార్లు మయూర వాహనంపై విహరించారు. ముందుగా అలంకార మండపంలో శ్రీస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు

మిగతా 2లో

# 'కృష్ణా'పై బ్యారేజ్ మేలు

### దిశ చైర్మన్ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ కృష్ణా నదిపై నిర్మించిన ఐకానిక్ బ్రిడ్జ్ బదులుగా బారేజ్ నిర్మాణం చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దిశా కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు.

మిగతా 6లో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ సంజీవ్‌కుమార్

## సాంప్రదాయానికి ఎవరు అడ్డు పడరు...
# అయితే ఏ దేవుడు హింసను ప్రొత్సహించడు

- దేవర గట్టులో జరిగిన సమీక్ష సమావేశంలో కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన

**హొళగుంద, మేజర్‌న్యూస్ :**

పురాతన కాలం నాటి నుండి ఆచారం,సాంప్రదాయం అంటు దేవరగట్టులో బన్నీ ఉత్సవాలను నిర్వహిస్తున్నారని చెబుతున్నారు అందుకు ఎవ్వరు అడ్డు పడరని ఆయితే హింసను సృష్టించాలని ఏ దేవుడు ప్రోత్సహించడని కర్నూల్ జిల్లా కలెక్టర్ సృజన అన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

సోమవారం కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీకృష్ణకాంత్ వివిధ శాఖాల అధికారులు సందర్శించారు. వారికి ఆలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. గట్టు కింద ఉన్న వినాయక దేవాలయంలో ఆలయ అర్చకులు పూజలు చేసి వారిని పూలమాలలతో సత్కరించారు. కింద నుండే దేవరగట్టు కొండను పరిశీలించారు. ఆలయ అర్చకుల ద్వారా దేవరగట్టు

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

వైపులా రెండు ఇంజన్‌లతో పట్టాలెక్కనున్నాయి. పుష్ అండ్ పుల్ విధానంలో పట్టాలపై పరుగులు తీసే ఈ రైళ్లు గరిష్టంగా గంటకు 200కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసే విధంగా కోచ్‌లు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం రైల్వే శాఖ ఆధునిక ఎల్‌హెచ్‌బి కోచ్‌లను ప్రధాన రైళ్లకు వినియోగిస్తున్నారు. దురంతో, రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ కోచ్‌లను వాడుతున్నారు. ఇక వందే సాధారణ్ రైళ్లకు అంతకంటే ఆధునిక పద్ధతుల్లో తయారు చేస్తున్నారు. కోచ్‌లను ఎయిర్ సస్పెన్షన్ విధానంలో తొలి సారిగా తయారు చేస్తున్నారు. దీని వల్ల ప్రయాణీకులు కుదుపులకు లోనయ్యే అవకాశం ఉండదని సాంకేతిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కోచ్‌లలో కూడా ప్రస్తుతం వాడుతున్న ఫ్యాన్ల కంటే ఆధునిక ఫ్యాన్లను వినియోగించనున్నట్లు తెలుస్తోంది. వీటి కారణంగా సైడు, లోయర్ బెర్తుల్లో వారికి కూడా గాలి సమృద్ధిగా తగులుతుందని సమాచారం. ఇక మరుగుదొడ్ల విషయంలో కూడా అనేక జాగ్రత్తలు తీసుకోనున్నట్లు

# సామాన్యుల కోసం వందే సాధారణ్ రైళ్లు..!

అధికారుల ద్వారా తెలుస్తోంది. ఈ రైలుకు నీటి ట్యాంకు కూడా పెద్దదిగా ఉంటుందని, ప్రయాణీకులు టాయిలెట్లను వినియోగించిన తరువాత ఆటోమేటిగ్గా నీటి ద్వారా శుభ్రం చేస్తుందని వారంటున్నారు. కాగా వందే సాధారణ్ రైళ్లతో రైల్వే శాఖ కొత్త ప్రయోగానికి తెర తీయనుంది. రెండు ఇంజన్లు, ఒక పాంట్రీ కార్‌తో కలిపి కనిష్టంగా 21, గరిష్టంగా 24కోచ్‌లు ఈ రైలుకు ఉంటాయని సమాచారం. వీటిలో రెండు లేదా మూడు కూర్చుని ప్రయాణించే కోచ్‌లు మిగిలిన అన్ని స్లీపర్ కోచ్‌లు ఉంటాయని సమాచారం. కూర్చొని ప్రయాణించే (2 సీటింగ్) కోచ్‌లలో ఒక కోచ్‌లో రిజర్వుడు సీట్లు


వందే రైలు నాన్‌ఏసీ కోచ్

ఉంటాయని, మరొకటి లేదా రెండు కోచ్‌లు అన్ రిజర్వుడు కోచ్‌లు ఉంటాయి. ఇక స్లీపర్ కోచ్‌లు ఇప్పటి వరకు మొత్తం రిజర్వుడు కోచ్‌లతో రైల్వే శాఖ నడుపుతోంది. వందే సాధారణ్ రైళ్లలో స్లీపర్ కోచ్‌లు కూడా రెండు లేదా మూడు అన్ రిజర్వుడు కోచ్‌లు ఉంటాయని రైల్వే శాఖ స్పష్టం చేస్తోంది. వీటికి సంబంధించి టికెట్లను రైలు స్టేషన్‌కు వచ్చే ముందు కౌంటర్లలలో జారీ చేస్తారు. అపుడే సీటు నంబరును కేటాయిస్తారు. దీని కారణంగా అత్యవసరంగా వెళ్లే ప్రయాణీకులు, వెయిటింగ్ లిస్టులో ఉండి సీటు కేటాయించని వారికి ప్రయోజనం చేకూరుతుందని వెల్లడవుతోంది. మొత్తం రైలులో నాన్ ఏసీ కోచ్‌లు మాత్రమే ఉంటాయని సమాచారం. వందే సాధారణ్ రైళ్లు 15 గంటల ప్రయాణ సమయం ఉన్న నగరాల మధ్య నిర్వహించనున్నారు. ప్రధాన స్టేషన్లలో మాత్రమే వీటికి హాల్ట్ ఉంటుందని స్పష్టమవుతోంది. ప్రస్తుతం ఈ రైళ్లను పట్టాలెక్కించే సమయానికి ఇంకా ప్రయాణీకులకు అనువుగా ఉంటే అవకాశాలను పరిశీలించి ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. వందే సాధారణ్ రైళ్ల వివరాలు తెలిసిన తరువాత వీటికి రాక కోసం ప్రయాణీకులు ఆసక్తిగా ఎదురు చూడటం ఖాయం.

### మల్లన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన

# దేవాదాయ శాఖ మంత్రి

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** దసరా మహోత్సవాల్లో భాగంగా శ్రీశైలం మల్లన్నకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు పట్టు వస్త్రాలను



సమర్పించారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అధికారులు,అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా వారు స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

### ఎన్నికల సామాగ్రి

# మొదటి దశ పరిశీలన ప్రారంభం

### - జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన


పరిశీలనకు వెళ్తున్న జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారత ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను జిల్లాలో ప్రారంభించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి దశ తనిఖీలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని పోలింగ్‌స్టేషన్లకు సంబంధంచి అవసరమైన ఈవీఎంలను నవంబర్ 10వతేదీ నాటి వరకు రాజకీయ పార్టీల సమక్షంలో పూర్తి స్థాయిలో పరిశీలించనున్నట్లు వెల్లడించారు. ప్రతి యంత్రంలోనూ ఓట్లు వేసి ఏదైనా సాంకేతిక లోపం ఉన్న వాటిని పక్కన పెట్టి, మిగిలిన వాటిని ఆమోదించేందుకు ప్రక్రియ అని వివరించారు. బెంగళూరు నుంచి వచ్చిన బెల్ ఇంజనీర్ల నిర్వహణలో వెబ్‌క్యాస్టింగ్ పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ జరుగుతోందన్నారు. ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు వరకూ జరిగే కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరై ఈవీఎంల సాంకేతికపై అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. కేంద్రంలోకి సెల్‌పోన్లు అనుమతించబోమని, గుర్తింపు కార్డులు ఉన్న సిబ్బంది మాత్రమే పనిచేస్తారన్నారు. సీసీకెమెరాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ నోడల్ అధికారి నాగరాజునాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

### సాంప్రదాయానికి ఎవరు అడ్డుపడరు..

# అయితే ఏ దేవుడు హింసను ప్రోత్సహించడు

(మొదటిపేజీ తరువాయి)

మాళమల్లేశ్వరస్వామి చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం వివిధ శాఖాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 24వ తేదిన జరిగే విజయదశమి బన్ని రోజున రాత్రి ఉత్సవంలో భక్తులకు హనీ జరిగరాదన్నారు. ఉత్సవంలో హింస చోటు చేసుకుంటే చట్టం తనపని చేసుకుని పోతుందన్నారు.కర్రలతో కాకుండా భక్తిభావంతో ఉత్సవాలను జరుపుకోవాలన్నారు.హింస జరగరాదు,హనీ కారాదు అందుకు డివిజన్ పరిధిలోని మండలాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలి..చైతన్యం తీసుకురావాలని రెవిన్యూ,పోలీసు శాఖా అధికారులకు ఆదేశించారు.ఉత్సవాలను ప్రశాతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఆయా శాఖాల అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. వైద్యా, నీటి సౌకర్యాలతో పాటు శానిటేషన్,విద్యుత్ అన్ని సౌకర్యాలు మొరుగ్గా ఉండాలని ఆయా శాఖాల అధికారులకు ఆదేశించారు.జిల్లా ఎస్పీ కృషి కాంత్ మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్సవాలకు భారీ పోలిసు బంధోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు.సారా నియంత్రణకు దాడులు చేస్తున్నామన్నారు.గత ఏడాది కన్నా ఈ సారీ సీసీ కెమారాల సంఖ్య పెంచి నిఘా ఉంచుతామన్నారు.ఆలురు సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవరగట్టు బన్ని ఉత్సవాలకు లైటింగ్ భాగా ఏర్పాటు చెయాలని కలెక్టర్‌ను కోరారు. ఎందుకంటే ఉత్సవాలను


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

తిలకించడానికి భక్తులు లక్షకు పైగా భక్తులు వస్తారన్నారు. దేవరగట్టుకు వచ్చే రహదారులు సరిగ్గా లేవని భక్తులు వాహనాలు ద్వారా, కాలినడకన వస్తుంటారని రోడ్లను మరమ్మత్తులు చెయించాలని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు కోరారు. ఆదేవిధంగా వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాట్లు చెయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్, డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, డిపిఓ వీరభద్ర గౌడ, డిఎల్‌పిఓ శ్రీనివాసులు, దేవదాయాశాఖా ఎసి రామాంజనేయులు, తహశీల్దార్ హుసేన్‌సాబ్, ఎంపిడిఒలు అల్లాబకాష్, సుహాసినమ్మ, ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్ఐ దినోజ్‌కుమార్, పిఆర్ జేఈ సోమప్ప, విఆర్ఒలు, ఆలయ కమిటి సభ్యులు వీరనాగప్ప, సోమప్ప, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### దూదేకుల ముస్లీం గర్జనను

# విజయవంతం చేయండి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గుంటూరులో ఈ నెల 29న హక్కుల సాధన కోసం నిర్వహించే దూదేకుల ముస్లీం గర్జన విజయవంతం చేయాలని గడివేముల మండల దూదేకుల అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ సర్పంచు జమాల్‌బాష, కార్యదర్శి డి.సోఫీ సాహెబ్‌లు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గడివేముల కొత్త బస్టాండు దూదేకుల సంఘం కార్యాలయంలో సోమవారం ఛలో గుంటూరుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రతకు, మత సామరస్యానికి నిజమైన తార్కారమైన దూదేకులు కొవ్వత్తుల్లా కరిగిపోతున్నా ఆదరించే నాదుడే కరవయ్యాడని అన్నారు. 76 సంవత్సరాల స్వతంత్ర భారతావళిలో ఆంధ్రప్రదేశ్‌లోనే 20 లక్షలకు పైగా దూదేకుల జనాభా ఉందని దామాషా ప్రకారం చట్ట సభల్లో అనేక రాజకీయ పార్టీలు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మైనార్టి పదవుల్లో వర్గీకరణ, దామాషా ప్రకారం పదవులతో పాటు బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే నూర్‌బాషా ముస్లీం కులస్తులకు చట్టసభల్లో అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడివేముల దూదేకుల అసోసియేషన్ నాయకులు జమాల్‌బాషా, మహబూబ్‌బాషా, సుభాన్, ఎక్స్ ఆర్మీ జమాల్‌బాషా, డిటిడిసి జమాల్‌బాషా, టీచర్ మహబూబ్‌బాషా, రైస్‌మిల్ జమాల్‌బాషా, యాసిన్‌బాషా, ఫోటోగ్రాఫర్ చాంద్‌బాషా, దస్తగిరి, ఐలన్న, బేకరీ సోఫీ, తదితరులు పాల్గొన్నారు.

# మయూరంపై మల్లన్న వైభవం



(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రదక్షిణ చేసి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కుమారి పూజలో రెండు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలకు పూలు, పండ్లు,నూతన వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించడం జరుగుతుంది. ఈ బ్రహ్మచారిణి అలంకారంలో దేవిని దర్శించటం వల్ల ఎల్లవేళలా విజయాలు చేకూరి మానసిక ఒత్తిళ్లు తగ్గుతాయని భక్తుల విశ్వాసం. శ్రీస్వామి, అమ్మవార్ల



ఉత్సవం సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమా లు, కళారూపాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఉభయ దేవాలయాలను వివిధ రకాల పూలతో అలంకరించటంతోపాటు విద్యుత్ కాంతులతో విరా జిల్లుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మ వారికి చంద్ర గంట అలం కారం స్వామివారికి రావణ వాహన సేవలు ఉంటాయి.



# బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయండి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి వీరభద్రుడు పిలుపునిచ్చారు.సోమవారం మండల ంలోని ముత్యాలపాడు గ్రామంలో బాల్యవివాహాలపై ఐసిడిస్ సూపర్వైజర్ సుశీలమ్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టప్రకారం నేరమన్నారు.తల్లిదండ్రులు తమపిల్లలకు18ఏళ్లు నిండకుండావివాహాలు చేయవద్దని, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలు జరగవని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ భాయి ,వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఉప సర్పంచ్ ఓబులేసు, వెలుగు సిసి దిల్షాద్,వైసీపీ నాయకులు తబ్బిబ్బు బాబు,చాంద్‌బాష,రెహమాన్,అంకన్న, దస్తగిరి, లక్ష్మానాయక్,అంగన్ వాడీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా కమిటీల నియామకం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా కిసాన్ మోర్చ కమిటిల నియామకం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డిశబరి,జిల్లా ఇంచార్జి రమేష్ నాయుడు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు బిజ్జి గాళ్ళ లింగన్న, మేడా మురళీధర్ కిసాన్ మోర్చ అధ్యక్షులు జిల్లా తాడి రామకృష్ణ రెడ్డి ,రాష్ట్ర అధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి పాల్గొని కమిటీలను ప్రకటించారు.కిసాన్ మోర్చ నంద్యాల జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా మందుల రామకృష్ణ దూలం శివరామి రెడ్డి కే.సాంబశివుడు యస్ ,రామచంద్ర రెడ్డి ఎం.వెంకట రమణ కురువ జయన్న , జిల్లా ప్రదాన కార్యదర్శులుగా బి గోపాల్ యాదవ్ బి. నాగమద్దిలేటి ,జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ నియామక పత్రాలు అంద జేశారు.ఈ సందర్బముగా కిసాన్ మోర్చ జిల్లా కమిటీ కి జిల్లా అధ్యక్షులు తాడి రామకృష్ణ రెడ్డి శుభా కాంక్షలు తెలియజేశారు. రైతు సమస్యలపై పోరాడి పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి సబ్యులు పాటుపడాలని కోరారు.



నియామక పత్రాలు అందజేస్తున్న జిల్లా బీజేపీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి

# మైనర్ డ్రైవింగ్‌ల పై స్పెషల్ డ్రైవ్

**కర్నూలు క్రైం,మేజర్ న్యూస్ :** కర్నూలు పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూల్ ట్రాఫిక్ డిఎస్పి నాగభూషణం కర్నూల్ ట్రాఫిక్ సీఐ గౌతమి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనల సోమవారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా కర్నూల్ నగరంలోని రాజ్ విహార్ , గాయత్రి ఎస్టేట్ సర్కిల్, సి క్యాంప్ సర్కిల్, రైల్వే స్టేషన్ రోడ్ సర్కిల్, సెంటర్లలో మోటారు వాహనాల పై ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న 24 మంది మైనర్లను పట్టుకొని కేసులు నమోదు చేశారు.మైనర్ల ప్రవర్తనలో మార్పు రానందున తదుపరి చర్య నిమిత్తం 24 వాహనాలను కర్నూల్ ఆర్టీవోకు పంపించారు.

# దసరా సెలవులకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త..!

**ముందు జాగ్రత్తలు పాటించాలని పాములపాడు మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి.**

**పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వండి .. దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతాం..**



పాములపాడు ఎస్సై అశోక్

**పాములపాడు,మేజర్‌న్యూస్:**దసరాపండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే వారు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పాములపాడు ఎస్సై అశోక్ హెచ్చరికలు చేవారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారుఆభరణాలు,వెండి వస్తువులు,డబ్బులుఉంచవద్దని అన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలని,ఇళ్ళకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ముందస్తుగా పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతామని అన్నారు.కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు , ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో,ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాలలో డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# పోలీసు కార్యాలయంలో స్పందన

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ యుగంగర్‌బాబు స్పందన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 86ఫిర్యాదులు వచ్చాయి.

– నా భర్త నాతో గొడవ పడి మరొక మహిళతో వివాహేతర సంబంధంతో నా 6ఏళ్ల బాలుడిని నేడు లేని సమయంలో ఎక్కడికో తీసుకెళ్లాడని, తనకు న్యాయం చేయాలని కర్నూలు ప్రకాష్‌నగర్ కు చెందిన సావిత్రి ఫిర్యాదు చేశారు.

– నా అన్న మల్లికార్జున ఆస్తి విషయంలో ఇతర వ్యక్తులతో కలిసి నన్ను, నా భార్యను కొట్టి తీవ్రంగా గాయపరిచారని తుగ్గలికి చెందిన లక్ష్మినారాయణ ఫిర్యాదు చేశారు.

– నా ఇంటికి అక్రమంగా ఆక్రమించుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని తాండ్రపాడు టీవీ9ప్రజానగర్ కాలనీకి చెందిన వసంత ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటపిఐ చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐలు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష ..ఎమ్మెల్యే ఆర్థర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకమే జగనన్న సురక్ష అని నందికొట్కూరు శాసనసభ్యులు తోగురు ఆర్థర్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామంలో సోమవారం ఎంపీడీవో గోపికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగాఉపయోగపడుతుందని వివరించారు. గ్రామంలోఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలనిఆయనసూచించారు.ఆరోగ్య సమస్యలు వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనల ప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు రాష్ట్రంలో ప్రతివానికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచనలు ఇస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నారని ఆయన వివరించారు. ఈ ఎమ్మార్వో రత్న రాధిక మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, సర్పంచ్ మంగమ్మ బాయ్, కో ఆప్షన్ నెంబర్ ముర్తుజావలి, వడ్డెరకార్పొరేషన్ డైరెక్టర్ రామసుబ్బయ్య, ముడియాల రమణారెడ్డి, బాలేశ్వర్ రెడ్డి, మురహరి రాజన్న, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, మాలిక్, షేక్షావలి, మండల స్థాయి అధికారులు ఉన్నతాధికారులు గ్రామ సచివాలయం సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లెల్సీ ఆయకట్టు పంటలు ఎండిపోతున్నాయి.. నీరు వదలండి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** తుంగభద్ర దిగువ కాలువ కింద ఆయకట్టు భూముల్లో సాగు చేసిన పంటలు ఎండి పోతున్నాయి వాటికి నీరు విడుదల చేయాలని డీపీ86, పీడీ కాలువల కింది ఆయకట్టు రైతులు సోమవారం కాలువ దగ్గర నాలుగు గంటల పాటు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు మాట్లాడుతూ గత కొంత వారాలుగా ఇరిగేషన్ ఏఈ కాలువలో వచ్చే నీటని చిన్న కాలువలకు వారబందీ పద్ధతిప్రకారం నీటిని వదులు తున్నారు. విడుదల అయ్యే అరకార నీరు కూడా పంటలకు సరిపోవడంలేదు. దీంతో సాగు చేసిన పంటలుఎండిపోతున్నాయి. ఇటు కాలువ నీరు అందక అటు వర్షాలు కురయక పోవడంతో రైతులకు ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీడీ కాలువ కింద దాదాపు 800 ఎకరాలు ఎండపోతుందని వారు తెలిపారు. వచ్చే రబీలో 2800 ఎకరాలు సాగు కావాల్సివుందన్నారు. ప్రస్తుతం ఎల్లెల్సీ అధికారులు వంటలకు సాగునీరు ఇవ్వకుండా కోడుమూరుకు వదిలినాము అంటు సమాధానం ఇస్తున్నారని మరో ఐదు రోజుల తరువాత మీకు నీరు విడుదల చేస్తామని తెలుపుతున్నారు. ఇప్పటికే వంటలు ఎండిపోతున్నాయి మరో ఐదు రోజులు ఉంటే వంటలు పూర్తిగా ఎండి పోతాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్ఎన్ మాబువలి, చిట్యాల మునెప్ప, కల్లపారి రంగముని, ముస్తాఫ్ సుల్తాన్, పూజారి రంగస్వామి, దరగలఖాజా, కురువ రంగన్న, కడియాల గిడ్డయ్య కోటెకల్ కుడూన్, కురువ లక్ష్మన్న, ఇక్బాల్, రైతులు పాల్గొన్నారు.




ఎల్లెల్సీ కాలువ దగ్గర నిరసన తెలుపుతున్న ఆయకట్టు రైతులు

# కొత్తపేటలో మంచినీటికి ప్రజల పడిగాపులు

★ ప్రజల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు



నీటి కోసం కాళి బిందేలతో పడిగాపులు కాస్తున్న ప్రజలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలం నెరణికి తాండ గ్రామ పంచాయితీ పరిధిలోని మజరా గ్రామమైన కొత్తపేట గ్రామంలో ప్రజలు నీటి కోసం ట్యాంక్ ముందు పడిగాపులు కాస్తున్నారు. గ్రామంలో నీటి సరఫరాకు ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు.ఆ ట్యాంక్‌కు వ్యవసాయ పోలంలో నిర్మించిన బోరు ద్వారా నీరు రావాల్సి ఉంది.అయితే ఆ బోరు నుండి ట్యాంక్‌కు నీరు ఎప్పుడు వస్తాయో తెలియదు గానీ నీటి కోసం అయితే ప్రజలు తోపుడు బండిలో బిందేలను వేసుకుని వచ్చి ట్యాంక్ ముందు కాళి బిందెలతో పడిగాపులు అయితే కాస్తున్నారు. ఆసలే వేసవి కాలంలా ఎండలు మండుతున్నాయి.ఎండ వేడికి గొంతు ఎండుతుంది.రానీ నీటి కోసం అయితే ప్రజలు పడిగాపులు కాస్తు చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు.ప్రజలు పడుతున్నా ఇబ్బందులు మాత్రం సంబంధిత అధికారులు పట్టించుకోవడ ంలేదని విమర్శలు వినబడుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి విషయాన్ని తెలుసుకుని ప్రజలు ఎదుర్కోంటున్నా నీటి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్జీలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించండి



వినతులు స్వీకరిస్తున్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** జగనన్నకు చెబుదాం–స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధితాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం–స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను జేసీ నారపురెడ్డి మౌర్య, డీఆర్వో మధుసూధన్‌రావు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్‌మెంట్ అందజేసేలా చర్యలు తీసుకోవడంతోపాటు అర్జీదాలకు ఇచ్చే ఎండార్స్‌మెంట్‌ను కార్యాలయాల వద్దకు పిలిపించి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీని వల్ల అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుడా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు మందు పిచికారి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల పరిధిలోని నాగలూటి గ్రామంలోని వీధుల్లో దోమల నివారణకు సర్పంచు ఉషారాణి ఆధ్వర్యంలో దోమల మందును పిచికారి చేయడం జరిగింది. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆదేశాల మేరకు పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు సర్పంచు తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, మలేరియా, డెంగ్యూ, తదితర జ్వరాలు రాకుండా ముందస్తుగా ప్రతిరోజు రోడ్లు శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా అన్ని రకాల పారిశుద్ధ్య చర్యలు తీసుకున్నామని అన్నారు.పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆయా కాలనీల్లో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టామని అన్నారు. వైస్ ఎంపీపీ నబీరసూల్,సహకార సొసైటి చైర్మెన్ నాగతులసిరెడ్డి, చిన్నపుల్లారెడ్డి, కరీం, భూపాల్‌రెడ్డి, హాజీస్, కురువ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ కాళికామాత అమ్మవారు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ విశ్వరూప పారిశ్రామిక నగర్‌లో కొలువుదిరిన శ్రీ కాళికామాత ఆలయంలో దసరా నవరాత్రులు విశ్వ బ్రాహ్మణ దసరా శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు దురుగడ్డ రవీంద్రాచారి ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా రెండవ రోజు అయిన సోమవారం శ్రీ కాళికామాత అమ్మవారు లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీదేవి పూజకు ఎస్. రాముడు ఆచారి దంపతులు, యద్దనపూడి శ్రీనివాసచార్యులు దంపతులు, ప్రసాద్ ఆచారి దంపతులు, ముత్తలూరు సురేంద్ర చార్యులు దంపతులు ఉభయ దారులుగా వ్యవహరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సోదరి సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కాళికా మాత అమ్మవారిని దర్శించుకున్నారు.

**అమ్మవారి శాలలో :** స్థానిక అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

**అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వాసవి మాత :** స్థానిక వాసవి మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు తొమ్మండ్రు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వాసవి మాతను దర్శించుకున్నారు.



# బ్రహ్మచారిణిదుర్గగా దర్శనమిచ్చిన కామేశ్వరీ అమ్మవారు

- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు
- వైభవంగా సహస్ర దీపాలంకరణ సేవ
- సింహ వాహనంపై అమ్మవారి గ్రామోత్సవం



సహస్ర దీపాలంకరణ సేవ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరీ అమ్మవారు బ్రహ్మచారిణిదుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం దసరా ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజున మూలవిరాట్ లైన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు విశేష ద్రవ్య అభిషేకార్చన పూజలు నిర్వహించారు. ప్రత్యేక యాగశాలలో కళశ పూజలు నిర్వహించి నేటి ఉభయదాతలను కంకణదారులను చేశారు. అనంతరం గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హోమాలను నిర్వహిం చారు.

**సహస్ర దీపాలంకరణ సేవ :** దసరా ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ కామేశ్వరీ అమ్మవారిని బ్రహ్మచారిణిదుర్గగా అలంకరించి కొలువుదీర్చారు. వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతశర్మలతో పాటు ప్రత్యేక పండితుల వేద మంత్రాలతో సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాలకు చెందిన చిన్నారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. అనంతరం వేద సమర్పణ నిర్వహించారు.



చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు

**సింహ వాహనంపై గ్రామోత్సవం :** అమ్మవారిని బ్రహ్మచారిణిగా అలంకరించి సింహ వాహనం పై కొలువుదీర్చారు. ప్రత్యేక అలంకారాలు నిర్వహించారు. అనంతరం నేటి ఉభయదాతలతో పాటు ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్వినీ, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డిలచే ప్రత్యేక పూజలను వేదమంత్రాలతో నిర్వహించారు. అనంతరం కూష్మాండ నారికేళ బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రదక్షణగా మాఢవీధుల్లో అమ్మవారి పల్లకి వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య అద్భుతంగా సాగింది. అనంతరం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి ఉభయదాతలకు వేద ఆశీర్వచనాలు అందించారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



అన్నపూర్ణాదేవికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** దేవి శరన్నవరాత్రుల్లో రెండవ రోజు సోమవారం దుర్గామాత అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శ్రీ సుబ్రమణ్యేశ్వ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వయుజ శుక్లపక్ష విదియ రోజున అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు పూజలు అందుకుంటారని అర్చకులు తెలిపారు. దుర్గామాతాను తొమ్మిది అవతారాల్లో పూజించడం జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల పాటు జరిగే నవరాత్రుల్లో భక్తులు అమ్మవారిని ప్రసన్నం చేసుకునేందుకు పూజలు చేస్తారు. అందుకే భక్తులు ఉపవాసం ఉంటారు. శనగబాళ్ల పాయసం నైవేద్యంగా సమర్పించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో వేణుగోపాల్, విజయమ్మ,రాధయ్య, ఉమాదేవి, డా.గిడ్డయ్య, సావిత్రి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కృష్ణమోహన్‌శెట్టి, గుంత సూర్యనారాయణ శెట్టి, కటకం సత్యమయ్య, వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



వివిధ అలంకరాల్లో దర్శమిచ్చిన అమ్మవారు



ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** నగరంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారు శ్రీ రాజరాముడు, గాయత్రితేవి, శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న అమ్మవారిశాలలో చిన్నారులు వేసిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## విజయవంతంగా ముగిసిన రాష్ట్ర స్థాయి చదరంగం ర్యాంకింగ్ పోటీలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్ర చెస్‌సంఘంఆధ్వర్యంలో నంద్యాల జిల్లాచెస్ సంఘం నిర్వహణలో స్థానిక రామకృష్ణా డిగ్రీ కాలేజీ స్వామి వివేకానంద ఆడిటోరియం నందు రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ స్కూల్స్ ఓపెన్ అండర్ 6,8,10,12,14,16 బాల బాలికల పోటీలు ముగిశాయి. ఈ పోటీలల్లో బాల బాలికల విభాగములో అండర్6 విభాగంలో జాషువా మంగనుస్,సాయి అర్షిత ,అండర్ 8 విభాగం లో బండ్ల పనిత్,షారోన్ బ్లెస్సి,అండర్10 విభాగంలో ,హర్షిత్ ఎక్కల గుణశ్రీ,అండర్12 విభాగ లో లక్షిత్, కటారి సజోష్నా,అండర్ 14విభాగంలో హర్షవర్ధన్, ఎక్కల శరణ్య,అండర్ 16 విభాగంలో షాలీమ్, అమూల్య.విజేతలుగా నిలిచారు. బహుమతి ప్రదానోత్సవానికిఅతిథులుగా రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి. వి .సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ సెక్రటరీ సోమేశుల నాగరాజు, టోర్నమెంట్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి ,ఆల్ కర్నూల్ చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవింద్ జీ యర్, 14వ వార్డ్ కౌన్సెలర్ సోమశేఖర్ రెడ్డి,నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామన్న, 23వ వార్డ్ కౌన్సలర్ పార్తుడు , చీఫ్ అర్బీటర్ ఉదయ్ కుమార్ నాయుడు గెలుపొందిన విద్యార్థులకు ట్రోఫీలు, జ్ఞాపికలు, పతకాలు అందజేశారు. క్రీడాకారులకు నంద్యాల లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షులు పి.వి. సుధాకర్ రెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేశారు.



శ్రీ రాజరాజేశ్వరి దేవిగా

# అమ్మవారు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని నిమిషాంబ దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండవరోజు సోమవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.అమ్మవారికి పంచామృతాభిషేకం , పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి పుష్పఅలంకారం, సహస్రమార్చన, మహామంగళ హారతి ఇచ్చారు.

# భవానీదేవి అలంకారంలో వాసవి మాత



భవానీదేవి అలంకారంలో అమ్మవారు

**గడివేముల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రం గడివేములలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు సోమవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు శ్రీ భవానీదేవి అలంకాంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ, వసంతలక్ష్మి వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారిని భవానీదేవిగా ప్రత్యేకంగా వివిధ రకాల పూలమాలలతో అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్యులు భవానీదదేవి అష్టోత్తరము, కుంకుమార్చన, తదితర పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసుధన్‌గుప్తా, కార్యదర్శులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# నేల బెలుం ఆలయానికి వెండి వస్తువు వితరణ



వెండి వస్తువులను అందజేస్తున్న దృశ్యం

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె సమీపంలో గల నేల బెలుం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు వెండి వస్తువులను అందజేశారు. అవుకు మండలం చనుగొండ్ల గ్రామానికి చెందిన బాచం నాగేశ్వర రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వీరభద్రా రెడ్డి సోదరులు మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయానికి వెండి పాత్ర మరియు శతగోపం సమర్పించారు. వీరు నంద్యాల మరియు అనంతపురంలలో మహేంద్ర ట్రాక్టర్ షోరూమ్ నిర్వాహకులుగా ఉన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణం టీచర్స్ కాలనీకి చెందిన అంబటి గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీ భ్రమరాంబ మాతకు వెండి తోడుగు సమర్పించారు. దాతలు అర్చకులు రవి స్వామికి వెండి వస్తువులు అందజేశారు. రవి స్వామి వారి చేత శ్రీ స్వామివార్లకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రఘు యాతం చంద్రహాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాయత్రిదేవి అలంకరణలో

# దుర్గామాత



**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి రామాల దేవాలయంలో సోమవారం దుర్గామాత గాయత్రిదేవి అలంకరనలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత కమిటీ నిర్వహకులు హోటల్ రామాంజి, మోహన్, బ్రహ్మ, కిషోర్, నబీలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఈ నెల 20 నుండి నంద్యాల అసెంబ్లీ స్థాయి షటిల్ టోర్నమెంట్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఈ నెల 20 వ తేది నుండి 22 వరకు నంద్యాల అసెంబ్లీ స్థాయి షటిల్ టోర్నమెంట్‌పోటీలు పట్టణం లోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణ లో ఫ్రెండ్స్ షటిల్ అసోసియేషన్ అధ్వర్య లో 17వ ఛాలెంజ్ కప్ 2023 ను నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ షటిల్ అసోసియేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ దసరా పర్వదినం సందర్భంగా విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి వి రమణా రెడ్డి సహకారంతో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్రెండ్స్ షటిల్ అసోసియేషన్ సలహాదారు చంద్రమౌళి మాట్లాడుతూ 20వ తేది 60+,21న 20+,40+ 22వ తేదీన 30+, 50+లకు పోటీలు జరుగుతాయని తెలిపారు. 20+,30+, 40+, 50+,60+ విభాగాలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 4 వేలు,రెండవ బహుమతి 3 వేలు,మూడవ బహుమతి 2 వేలు,నాల్గవ బహుమతి వెయ్యి రూపాయలు ,60ం విభాగం లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 3వేలు రెండవ బహుమతి 2 వేలు,మూడవ బహుమతి వెయ్యి రూపాయలు నగదు బహుమతి ఇస్తామన్నారు. అధ్యక్షులు మద్దిలేటి మాట్లాడుతూ 22 వ తేది సాయంత్రం అన్ని విభాగాల ఫైనల్స్ జరుగుతాయని, అవుట్ డోర్ క్రీడాకారులు మాత్రమే పోటీలలో పాల్గొనాలని తెలిపారు. ఎంట్రీ ఫీజు 19వ తేది. మధ్యాహ్నం లోపు 200 రూపాయలు చెల్లించి ఇద్దరి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 8500533 619,9030865101 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశం లో జాయింట్ సెక్రెటరీ సోమ శేఖర్, ట్రెజరర్ బ్రహ్మానంద రెడ్డి,సభ్యులు రామయ్య,చక్రి,హరి,మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం

**చాగలమర్రి , మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యమే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమని సర్పంచు శంకరమ్మ భాయి , ఎంపిపి వీరభద్రుడు, పేర్కొన్నారు. సోమవారం మండలం లోని ముత్యాలపాడు ఒకటవ సచివాలయ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ప్రజలకు స్త్రీ వ్యాధి నిపుణురాలు రాధికజ్యోతి ,శబరీష్ ఎండి జనరల్ సర్జన్,కంటి వైద్య సహాయకురాలు సౌజన్య,స్థానిక వైద్యాధికారులు ఇమ్రాన్,సుల్తానాలు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలారఫి,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,నీటి సంఘం అధ్యక్షుడు శేషురమేష్, ఉపసర్పంచ్ ఓబులేస్,హెల్త్ఎడ్యుకేటర్ రత్నాలు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,పంచా యతీ కార్యదర్శి దాసు,విఆర్ఓ ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు తబ్బిబ్బు బాబు,చాంద్‌భాష, అంకన్న,లక్ష్మానాయక్, దస్తగిరి,సుబ్బ రాయుడు,రెహమాన్,లూకా ప్రసాద్,పవన్ కుమార్ గౌడ్ (బాబు) శేషు రమేష్ ,వైద్య, ఆరోగ్య,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

## ప్రజారోగ్యానికి రక్ష జగనన్న ఆరోగ్య సురక్ష

**కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి**

**డోన్ మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యానికి రక్షగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తు ందని కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి డోన్ ఎంపీడీవో శ్రీనివాసులు, కమలాపురం సర్పంచ్ అర్జున్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి ముందస్తుగానే వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముందస్తుగా వైద్యులను సంప్రదించడం ద్వారా రోగాలను మొదట్లోనే నియంత్రించడం సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనపకుంట సర్పంచ్ కళ్యాణి ,ప్రభుత్వ వైద్యులు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు కలియ తిరుగుతూ ఎమ్మెల్యే..



సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎమ్మెల్యే

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పట్టణ అభివృద్ధిలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి నిర్విరామంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల క్షేమమే తన ధ్యేయంగా వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానంటూ ఎమ్మెల్యే ప్రజలకు చేసి చూపిస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని 34వ వార్డు వీసీ కాలనీలో 156వ రోజు వార్డు ఇన్‌చార్జి జాకీర్ హుశేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పాల్గొని ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మాబున్నీసా, సునీత, గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మారుపేరు చంద్రబాబు - మాజీ ఎమ్మెల్యే బీవీ

**కక్షసాధింపుతోనే చంద్రబాబును అరెస్టు చేశారు**

**వైసీపీకి గుణపాఠం తప్పదు - మాజీ ఎమ్మెల్యే బీవీ**



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూర్ టౌన్ మేజర్ న్యూస్ :** మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధికి మారుపేరుగా నిలిచారని, రాజకీయంగా చంద్రబాబును ఎదుర్కొనే సత్తా లేనందునే అక్రమంగా కేసు బనాయించి ఇబ్బంది పెడుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక 1వ వార్డులో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం సభలో బీవీ మాట్లాడుతూ చేయని నేరానికి, జరగని అవినీతికి చంద్రబాబును జైల్లో పెట్టడం దారుణమన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా వేలాది మంది యువత నైపుణ్య శిక్షణ పొందారని, వారు దేశ విదేశాల్లో ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. న్యాయ వ్యవస్థలపై గౌరవం ఉందని చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా ప్రజాక్షేత్రంలో వస్తారన్నారు. చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తే సహించం అన్నారు. చంద్రబాబుకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగున వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తురేగల్ నజీర్ అహమ్మద్, రాజు, మహేష్, సోమన్న, మినప్ప, సరోజ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు మరింత చేరువైన వైద్య సేవలు..ఆర్థిక మంత్రి బుగ్గన

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డోన్ పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చి చికిత్సను మరింత చేరువ చేశామని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. పట్టణంలోని పాతపేట. రోకలిబండ సత్రంప్రాంతాలలో రూ. 1.6 కోట్లతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించినట్లు ఆయన స్పష్టంచేశారు. డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్‌తో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌తో కలిసి సోమవారం ప్రారంభోత్సవం చేశారు. తొలుత పాతపేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవం అనంతరం స్థానిక ప్రజలతో గ్రీవెన్స్ నిర్వహించారు. వారి ఫిర్యాదులను స్వీకరించి అధికార యంత్రాంగానికి తగు ఆదేశాలిచ్చారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముచ్చటించారు. కొత్త కార్యాలయ భవనంలో ప్రజలకు మరింత సమర్థవంతంగా వైద్య సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. మున్సిపల్ ఛైర్మన్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శిలాఫలకాలను ఆవిష్కరించారు. పాత బస్టాండ్ వద్ద ప్రారంభించిన యూపీహెచ్ సీలో స్థానిక ప్రజలు మంత్రి బుగ్గన చేసిన అభివృద్ధిపై ప్రశంసల జల్లు కురిపించారు. డోన్ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో మంత్రి బుగ్గన నిరంతరం చేసిన కృషిని మరచిపోమని,నలభై ఏళ్లలో లేని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపారని వారు స్పష్టం చేశారు. అనంతరం బుగ్గన శేషారెడ్డి ఇండోర్ స్టేడియం పక్కన నిర్మిస్తోన్న క్లబ్ హౌస్ పనులను మంత్రి పరిశీలించారు. దాని ఎదురుగా మున్సిపల్ కార్యాలయ భవనంలోకి వెళ్లే రహదారి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఆతర్వాత రూ. 7.6 కోట్లతో నిర్మిస్తోన్న కూరగాయల మార్కెట్ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కాంట్రాక్టర్లు, అధికారులను మంత్రి ఆదేశించారు. అంతకు ముందు పట్టణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవానికి బేతంచెర్ల నుంచి డోన్ కు



వస్తున్న సమయంలో నగరవనాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సందర్శించారు. అడ్మిన్ బ్లాక్, సందర్శకులకు కావలసిన వసతి ఏర్పాట్ల పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మిగిలిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్ , ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, ఆర్డీవో వెంకట రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు కురుకుంద హరి ,నంద్యాలజిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్, కౌన్సిలర్లు టి.ఈ.దినేష్ గౌడ్, మల్లికార్జున రెడ్డి ,సాదిక్, పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వైద్య సేవలు అందించండి

**– జగనన్నకు చెబుదాం..స్పందన**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో నిరుపేద రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిలు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరాలకు వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మెడికల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు రాకుండా పర్యవేక్షించాలన్నారు. అర్బన్ ప్రాంతాల్లోని మెడికల్ క్యాంపులకు ఐఎంఏ డాక్టర్ల సేవలు వినియోగించుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం గోస్పాడు మండలానికి చెందిన వికలాంగుడైన సుబ్బయ్యకు మూడు చక్రాల సైకిల్‌ను పంపిణీ చేశారు.



ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

## బాల్యంలో ఆధ్యాత్మికతతోనే సన్మార్గం నడవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** బాల్యంలో ప్రాథమిక దశ నుంచే ఆధ్యాత్మికత అలవడితేనే విద్యార్థులు మంచి మార్గంలో నడుస్తారని కర్నూలు నగర మేయర్ బి.వై.రామయ్య అన్నారు. సోమవారం నగరంలోని కోల్స్ ఆవరణలో చైల్డ్ ఏవలిజం కారి ఆధ్వర్యంలో చైల్డ్ గుడ్ న్యూస్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన నగర మేయర్ బి.వై.రామయ్య, రిటైర్డ్ ఆఫీసర్ కారుఅంబ్రోస్, సెస్ కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి, కమిటీ చైర్మన్ అనిల్‌నాథ్, వైస్‌చైర్మన్ విజయకుమార్ కాంప్ బెలూన్స్ వదిలి, శాంతికి చిహ్నమైన పావులు వదిలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.వై.రామయ్య మాట్లాడుతూ మంచి మార్గంలో నడిచి భావిపౌరులుగా ఎదగాలన్నారు. ఇలాంటి క్యాంపులను ప్రతి ఒక్కకూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సన్నీ ఐజాక్, పాల్ అగస్టీన్, దేవిడ్, రవికుమార్, హేన స్టెల్లాపాల్, రమేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.



## శాంతి ర్యాలీని విజయవంతం చేయండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మంగళవారం నిర్వహించే శాంతి ర్యాలీని విజయంతం చేయాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు, నంద్యాల జిల్లాల అధ్యక్షుడు బి.టి.నాయుడు, మల్లెల రాజశేఖర్ కోరారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాలు కలిసి నగరంలోని ఎస్టీబీసీ కళాశాల మైదానం నుంచి సంఘీభావ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, శ్రేణులు సహకారాలు అందించాలన్నారు.



సూర్య

మంగళవారం | 17 అక్టోబర్ 2023



కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న సీపీఐ నాయకులు

### కరువు ప్రకటన కోసం

# కదం తొక్కిన కామ్రేడ్లు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి కోరుతూ సీపీఐ, ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. మొదటగా అంబేద్కర్ భవన్ నుంచి వందలాదిమంది సీపీఐ శ్రేణులు, రైతులతో ఎండిన పంట మొక్కలతో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వినూత్న రీతిలో ఎద్దులబండిపై రైతు ఆత్మహత్య చేసుకుంటున్నట్లుల ప్రదర్శించారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య, గిడ్డయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పత్తి, వేరుసెనగ, కంది, ఆముదం, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల



డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. జిల్లాలో రైతుల ఆత్మహత్యల పరంపర సాగుతున్నా జిల్లా కలెక్టర్ గాని, ఇద్దరు మంత్రులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులు ఆదుకోకపోతే ప్రజాప్రతినిధు లను ఎక్కడికక్కడే అడ్డుకుంటామన్నారు. కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించేందుకు ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తేవాలన్నారు. జిల్లా కలెక్టర్ తమ సమస్యలు వినేందుకు బయటకు రావాలంటూ గేట్లు తీసుకొని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకుంటారు. డీఆర్ఓ మధుసూధన్‌రావు బయటకు రావడంతో ఉధృత వాతావరణం సద్దుమణి గింది. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు జగన్నాథం, రసూల్, మునెప్ప, అజయ్‌బాబు, న బిరసూల్, రామక్రిష్ణారెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, కారుమంచి, తిమ్మయ్య, గిడ్డమ్మ, సోమన్న, షాబీర్‌బాష, నాగరాజు, శ్రీనివాసరావు, రవిమోహన్, సుదర్శన్, రాజు, అమీనాబీ, మారెప్ప, నాగప్ప, శరత్, రంగస్వామి, మల్లప్ప, పెద్దయ్య, రమేష్ పాల్గొన్నారు.

### నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంను

## మండల ఎంపీపీ పరిశీలన

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని వెంగల్‌రెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల ఎంపీపీ దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి పరిశీలించారు. సోమవారం జెసిఎస్ మండల కన్వీనర్ ముడిమెల పుల్లారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌తో కలిసి నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ప్రజలకు సౌకర్యవంతంగా అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఇప్పటి వరకు స్లాప్ పూర్తి అయిందని త్వరలోనే పూర్తి స్థాయి భవనాన్ని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఎంపీపీ తెలిపారు. రేపు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కడమలకాల్వ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తుండ టంతో ఎంపీపీ స్థానిక నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ జిక్రియా, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెసిఎస్ మండల కన్వీనర్

### రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా

## జాఫర్ హుస్సేన్ బేగ్



**కర్నూలులీగల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ స్టాండింగ్ కౌన్సిల్ గా ఎం జాఫర్ హుస్సేన్ బేగ్ ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య పరిపాలన అధికారి ఎల్ అబ్దుల్ ఖాదర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన 1999 సంవత్సరంలో న్యాయవాదిగా ఎన్రోల్మెంట్ అయ్యి కర్నూలు దివంగత సీనియర్ న్యాయవాది జి నాగలక్ష్మి రెడ్డి వద్ద శిష్యరికం చేశారు. అనతి కాలంలోనే సివిల్ కేసులను వాదించి కర్నూలులో పేరు తెచ్చుకున్నారు. దాదాపు 24 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ స్టాండింగ్ కౌన్సిల్ గా 8 జిల్లాలైన అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలకు నియమించారు. ఈయన నియామకం పట్ల కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగభూషణం నాయుడు, చక్రపాణి,సీనియర్ న్యాయవాదులు ఎదిరే శ్రీనివాసులు,సత్యారెడ్డి, జి చలపతిరావు, ఏ.అనిల్ కుమార్, షకీల్ అహమ్మద్, సయ్యద్ షాబుద్దీన్, లు సంతోషం వ్యక్తం చేశారు.

### జాతీయ రహదారి 167ను

## పూర్తి చేయాలి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండి తెలంగాణ వరకు ఏపి మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 167పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సృజనకు సిపిఎం నాయకులు నారాయణస్వామి, షాకిర్‌లు విన్నవించారు.సోమవారం దేవరగట్టు ఉత్సవాలపై స్థానికులతో సమావేశం ఏర్పాటు సందర్భంగా ఆలూరు విశ్రాంతి భవనంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి నియోజకవర్గంలో జాతీయ రహదారి పనులు నిలిపివేయడంతో గుంతలమయం అయిన రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దాదాపు ఎస్ఆర్‌కె సంస్థ నాలుగేళ్లుగా పనులు నత్తనడకన చేపడుతున్నారని వీరి ఆలసత్వం వల్ల చాలామంది ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని అలాగే పట్టణంలో రోడ్డుకు ఇరు వైపులా బంకులు వే సుకొని బతుకుతున్న చిరు వ్యాపారుల కడుపు కొట్టారన్నారు.చాలామంది పట్టణంలో రోడ్డుపై వచ్చే ధుమ్ము, దూళికి అనారోగ్యం బారిన పడ్డార న్నారు. దీనిపై జిల్లా క లెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ సంభందిత అధికారులతో చర్చించి పనులు చేపడుతామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మైనా, గోవర్ధన్, మారెప్ప, రామదాసు, ఉశేని, చంద్ర, మల్లికార్జున పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు నారాయణస్వామి

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధి కల్లూరు మండలం తడకనపల్లె క్రాస్ రోడ్డు వద్ద 44 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్వేర్ ఉద్యోగి నూర్ మొహమ్మద్ (23) దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం టౌన్ కు చెందిన చిన్న షేక్షావలి కుమారుడు నూర్ మొహమ్మద్ హైదరాబాద్ లోని అసంచర్ %ూాజజజుచీుఖ=జు% కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నా డు. సదరు కంపెనీ వారు మూడు నెలలపాటు వర్క్ ఫ్రం హెూం ఇచ్చినందున నూర్ మొహమ్మద్ తన స్వగ్రామమైన అనంతపురం టౌన్ కు 16 తేదీన తెల్లవారుజామున 4-00 గంటలకు తన మోటార్ సైకిల్ ఏ పి 39 ఎస్ జి 4397 లో హైదరాబాద్ నుండి బయలుదేరారు. ఎన్ హెచ్ 44 రోడ్డుపై అనంతపురం టౌన్ కు వెళు తూ ఉండగా మార్గమధ్యంలో ఉదయం సుమారు 6-50 గంటలకు తడకనపల్లె క్రాస్ వద్దకు వచ్చేసరికి తన మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వస్తు మోటార్ సైకిల్ ను కంట్రోల్ చేసుకోలేక ఎన్ హెచ్ 44 డివైడర్ ను ఢీ కొట్టడాడు . దీంతో మోటార్ సైకిల్ పై నుండి కిందపడి సుమారు 10 మీటర్లు ఈడ్చుకుంటూ వెళ్ళటం వలన తలకు కుడివైపు చంక వద్ద బలమైన రక్త మరియు మూగ గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు. ఈ మేరకు మృతుని తండ్రి షేక్ షేక్షావలి ఉలిందకొండ పిఎస్ కు వచ్చి ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ఓర్వకల్లు మండల సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివనాగప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరై వారి ప్రగతి నివేదికలను చదివి తె లియ ుజే స్తార న్నార ు. ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

(మొదటిపేజీ తరువాయి)

# 'కృష్ణా'పై బ్యారేజ్ మేలు

సోమవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దిశ చైర్మన్ ఎంపీ డాక్టర్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నుంచి ఉన్న డెవలప్మెంట్ గురించి మరియు కేంద్ర ప్రభుత్వం 44 పథకాలుపై డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ విషయమై నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేశామన్నారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలాల పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులను కోరారు. దిశ కమిటీ మెంబర్ నగరంలో ప్రైవేట్ ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లు అవినీతికి నిలయంగా మారాయని, భ్రూణహత్యలు అబర్షనులు చేస్తున్నారని తెలిపారు. ఈమేరకు స్పందించిన సంజీవ్‌కుమార్ సంబంధిత అధికారులు అటువంటి ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని, ఒక వైద్యుడినన్న జైలు పాలు చేస్తే అలాంటివి నివారించవచ్చని ఆవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కర్నూలు రైల్వేస్టేషన్‌కు ప్రస్తుతం తూర్పు దిక్కున గేటు ఉందని పశ్చిమ దిక్కున కూడా గేటు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై కర్నూలు నగర మేయర్ స్పందిస్తూ పశ్చిమ దిక్కున గేటు ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. పత్తికొండ వీవర్స్ కాలనీ నందు 244 ఇంటి స్థలాలకు అప్రోచ్ రోడ్డు కావాలని కోరుతూ అందుకు 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, అందుకు గాను మైనింగ్ గ్రాంట్ నుంచి 15లక్షలు, ఎంపి నిధుల నుంచి 15లక్షలు సమకూరుస్తామన్నారు. పులకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పై నీటిపారుదల శాఖ ఎస్.ఈ రెడ్డి శేఖర్ రెడ్డి తో ఎంపీ ఆరా తీశారు.ఎస్ ఈ స్పందిస్తూ హైడ్రాజికల్ క్లియరెన్స్ కావాలని ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు వెనక్కి పంపిందని తెలిపారు. సి.బెళగల్ చెరువులో 1 టిఎంసి నీరు స్టోర్ చేసే విధంగా డి.పి.ఆర్‌ను ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఎస్‌ఈ వివరించారు. ఎమ్మెల్యేలు దిశ కమిటీ సభ్యులు పలు విషయాలు లేవనెత్తా రు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మోరియా, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే డా. సుధాకర్ ,కర్నూలు నగర మేయర్ బివై రామయ్య, జడ్పీ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా దిశ కమిటీ సభ్యులు పాలకుర్తి రమేష్, యిల్లూరు నరసింహ, ఆమడగుంట్ల కృష్ణారెడ్డి, రాజు, వాణి జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.





### టిడిపి గెలుపు కోసం

# సైనికుడిలా పనిచేస్తా : రవిప్రసాద్

**– భారీ ర్యాలీ, బాణసంచా, గజమాలతో బుడ్డాకు స్వాగతం**
**– టిడిపిలో నాయకులు, కార్యకర్తలకు సముచిస్థానం : బుడ్డా**


బుడ్డా సమక్షంలో టిడిపిలో చేరుతున్న రవిప్రసాద్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** దేశంకోసం సరిహద్దుల్లో సైనికులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎలా పనిచేస్తున్నారో అలాగే తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, బుడ్డాను గెలిపించేందుకు సైనికుడిలా పనిచేస్తానని కొప్పరపు రవి ప్రసాద్ అన్నారు. సోమవారం వైసిపిని వీడి మాజి ఎమ్మెల్యే బుడ్డా ఆధ్వర్యంలో టిడిపి ఖండువ వేసుకున్నారు. టిడిపిలో చేరేందుకు బుడ్డాను ఆహ్వానించి రవి మొబైల్ షాపు నుంచి ర్యాలీగా బయలు దేరి గౌడు సెంటర్ వరకు భారీగా బాణాసంచా, డ్రమ్స్‌తో చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి బుడ్డా, రవిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జగద్గురు మఠంలో


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బుడ్డా రాజశేఖర్ రెడ్డి, రవిప్రసాద్

రవితోపాటు 100పైగా టిడిపి ఖండువా కప్పి బుడ్డా సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి తీర్థం పుచ్చుకున్న రవి మాట్లాడుతూ వైసిపి పార్టీలో తాను ఎంతో కష్టపడి పనిచేశానని, అయితే తనకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టిడి పిలో బుడ్డా నాయకత్వంలో ఇక నుంచి పనిచేస్తానని, గెలుపే ధ్యేయంగా ప్రాణాలకు తెగించి పనిచేస్తానని, ఇక నుంచి తానేంటో చూపిస్తానని, బుడా నాయకత్వంలో అలుపెరనగి సైనికుడిలా పోరాడతానని అన్నారు. అనంతరం బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటే ప్రజల పార్టీ అని ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తు అమ్మలా అందరిని ఆదరించే పార్టీ టిడిపి అని అన్నారు. టిడిపి గెలుస్తోందనే భయంతోనే చంద్రబాబును ఇబ్బంది లకు గురిచేస్తున్నారని, ఇందంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, మార్పు నియోజకవర్గం నుంచే మొదలైందని, టిడిపి గెలుపును ఆపడం ఎవ్వరి తరం కాదని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కలిముల్లా, రామలింగారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, వేణు, రామ్మూర్తి, సతీష్, శ్రీకాంత్, అబ్దుల్లాపురం బాష, నాగూర్ ఖాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ముగిసిన శౌర్య జాగరణ యాత్ర

**–వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ**


మాట్లాడుతున్న గోరంట్ల రమణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర దిగ్విజయంగా ముగిసిందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల రమణ అన్నారు. సోమవారం నగరంలోని వరసిద్ధి వినాయక స్వామి సమావేశ మందిరంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల రమణ మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ షష్ట్యబ్ది ఉత్సవాలు సందర్భంగా గత నెల సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14వతేదీ వరకు కేంద్ర కమిటీ ఆదేశం మేరకు చేపట్టిన శౌర్య జాగరణ యాత్ర జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో మొత్తం రెండు రథాలు పర్యటించాయని, కర్నూలు డివిజన్ కేంద్రం నుంచి ఒకటి, ఆదోని డివిజన్ కేంద్రం ఒకటి తిరిగాయన్నారు. కర్నూలు డివిజన్‌పరిధిలోని కర్నూలు నగరంలో గత నెల 30న పాతనగరం జమ్మిచెట్టు వద్ద ఉన్న శ్రీ లలితాపీఠం నుంచి ప్రారంభమై నాలుగు పోలీసుస్టేషన్ల పరిధిలో ఆరు డివిజన్‌లలోనూ, కర్నూలు, కల్లూరు, ఓర్వకల్లు, వెల్దుర్తి, క్రిష్ణగిరి, కోడుమూరు, గోనెగండ్ల, సి.బెళగల్ మండలాల్లో పర్యటించి గూడూరు మండల కేంద్రమైన గూడురు మున్సిపాలిటీలో రథయాత్ర ముగిసిందన్నారు. అశేషమైన హిందూ సమాజం కదిలి వచ్చిందన్నారు. జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధికంగా యువశక్తి కలిగిన దేశం భారతదేశమన్నారు. హిందూ యువకులు వ్యసనాలకు బానిసకలు కాకుండా శారీరక, మానసిక దృఢాత్వాన్ని కలిగి ఉండటం కోసం, దేశం పట్ల సనానత ధర్మం పట్ల భక్తి ఉండటం కోసం ఈ యాత్ర చేపట్టామన్నారు. యాత్రకు సహకరించిన ప్రతి ఒక్కటిరి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రథప్రముఖ్ గోవిందరాజులు, జిల్లా ప్రసార–ప్రచార ప్రముఖ్ రామక్రిష్ణ, రాము పాల్గొన్నారు.

# జిల్లా అధికారుల ఉత్తర్వులు అంటే అంత చులకనా?

**– డిప్యుటేషన్ పై జాయిన్ అవ్వని జూనియర్ అసిస్టెంట్**
**– ఆర్ఐని నియమించాలని ప్రజల విన్నపం**



బండిఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఉన్నతాధికారుల ఉత్తర్వులు అంటే కింది స్థాయి సిబ్బందికి రాను రాను చులకనైపోతున్నాయి. ఇటీవలే జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. బండిఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంలో ఖాళీల భర్తీ కోసం గడివేముల జూనియర్ అసిస్టెంట్‌ను బండిఆత్మకూరు రెవెన్యూ కార్యాలయానికి డిప్యుటేషన్ పై ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 10న ఉత్తర్వులు జారీ చేశారు. వారం గడుస్తున్నా ఇప్పటి వరకు జూనియర్ అసిస్టెంట్ బండిఆత్మకూరులో బాధ్యతలు చేపట్టలేదు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటున్నా వారి ఆదేశాలను కింది స్థాయి అధికారులు బేఖాతారు చేయడం జిల్లా వ్యాప్తంగా పరిపాటి అయింది. జిల్లా అధికారుల ఆదేశాలనే పాటించలేని సిబ్బంది ప్రజలకు ఏ మేరా సేవలు అందిస్తారో అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలాగే జిల్లా అధికారులు బండిఆత్మకూరు రెవెన్యూ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఆర్ఐ స్థానాన్ని భర్తీ చేసి ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వినతులను త్వరితగతిన పరిష్కరిస్తాం

**– మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ**


వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ భార్గవతేజ

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించిన వినతులు త్వరితగతిన పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. నెహ్రూనగర్‌కు చెందిన కుచేలుడు తమ కాలనీలో నీటి వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందని ఫిర్యాదు చేశారు. ఉల్చాల రోడ్డు లోటస్ విల్లాస్‌కు చెందిన రాజశేఖర్‌గౌడ్ తమ వీధిలో మురుగునీటి నిల్వ నిలవడంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అలాగే పలు కాలనీల ప్రజలు తమ తమ కాలనీల్లో నెలకొన్న సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ వేణుగోపాల్, డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్‌కుమార్, డీఈ ఈ రవిప్రకాష్, డీఈఈ నరేష్, మేనేజర్ చిన్నరాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా పథకం అండగా ఉంటుందని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి అన్నారు. శరీన్ నగర్ 29వ వార్డు 72వ వార్డు సచివాలయ పరిధిలో ని ఫారూఖ్ మృతి చెందాడు. ఈయనకు వైఎస్సార్ బీమా ఉండటంతో తక్షణ సహాయం కింద మృతుడి భార్య షభనాకి కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయన మాట్లాడుతూ బీమా కింద వచ్చే సొమ్ము త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ రాహుల్, నాయకుడు హుస్సేన్ ఆలం, వాలంటీర్ ఐయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సీఎం లక్ష్యం

**– సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి**


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సౌకర్యాలు ఇంటి వద్దే కల్పించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. గిరిజనులు వైద్య శిబిరానికి వచ్చేందుకు వైసీపీ ఐటీ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్రనాథ్‌రెడ్డి బస్సులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ భీమానాయక్, వైద్యాధికారి డాక్టర్ మనోహజ్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ మేరీదాస్, ఎంపీడీవో సావిత్రి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, హెల్త్ కార్యదర్శి పుష్పలత పాల్గొన్నారు.

# యువజన రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షునిగా బత్తిన కిరణ్


బత్తిన కిరణ్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రామలింగయ్యపల్లె గ్రామానికి చెందిన మాజీ జడ్పీ ఛైర్మన్ బత్తిన వెంకటరాముడు సోదరుడు బత్తిన సూరి కుమారుడు బత్తిన కిరన్ కురువ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చిత్తూరు జిల్లాలో కురువ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కురువ సంఘం యువజన రాష్ట్ర అధ్యక్షునిగా బత్తిన కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు కురువలకు, ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలను కేటాయించాలన్నారు.

# కరెంటు కోతలు ఆపాలి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** కరెంటు కోతలు ఆపి నిర్విరామంగా రైతులకు 9గంటలు కరెంటు ఇవ్వాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి మధుసూధన్ కోరారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓర్వకల్లు మండలంలో బోర్ల కింద పంటలు వేసిన రైతులకు కరెంటు సక్రమంగా రాక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే అధికారులు స్పందించి 9గంటల కరెంటు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాసూంబాష, లక్ష్మన్న పాల్గొన్నారు.

సూర్య



# అన్నపూర్ణే సదా పూర్ణే శంకర ప్రాణవల్లభే..



బ్రహ్మచారిణిదేవి అలంకరణలో శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు



శ్రీబాలాత్రిపుర సుందరిదేవి అలంకరణలో శ్రీకాళికాంబ



శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో శ్రీశృంఖలాదేవి అమ్మవారు



కోదండరామాలయంలో శ్రీగాయత్రీమాత అలంకరణలో అమ్మవారు



శ్రీబ్రహ్మచారిణి దుర్గాదేవి అలంకరణలో శ్రీలక్ష్మీదేవి అమ్మవారు



ప్రత్యేక పూజలందుకుంటున్న శ్రీలక్ష్మీ నృసింహ స్వామి

**– రెండో రోజు దసరా శర న్నవరాత్ర ఉత్సవాలు**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**

దేవీ శరన్నవరాత్ర ఉత్సవాలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శోభకృత్ నామ సంవత్స రం దక్షిణాయణం శరత్ రుతువు అశ్వీయుజ మాసం శుక్లపక్షం విదయ పురస్క రించుకుని పట్టణంలోని అమ్మవారి ఆలయాలను అత్యంత సుందరంగా విద్యుత్ బల్బులతో అలంకరించారు. పది రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి పది రోజుల్లో ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా ఆయా అవతారానికి సంబంధించి ప్రత్యేక నైవేద్యాన్ని సమర్పించడం జరుగుతుంది. వేద పండితుల ఆచార్యత్వంలో ప్రతిరోజూ అమ్మవారికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజాదికాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సోమవారం పట్టణంలోని శ్రీచంద్రశేఖర కాళికాంబదేవి ఆలయంలో శ్రీకాళికాంబ దేవి అమ్మ వారు శ్రీబాలాత్రిపుర సుందరిదేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా, శ్రీబ్రహ్మానం దీశ్వర స్వామి ఆలయంలో శ్రీబ్రహ్మచారిణి దేవిగా, శ్రీచంద్రఘంటదేవి అలంకరణలో అమ్మవార్లు దర్శనమిచ్చారు. బాలాజీ కాంప్లెక్స్ మండపంలో శ్రీశృంఖలాదేవి అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా ఆలయ శాశ్వత అధ్యక్షులు కశెట్టి కృష్ణమూర్తి, కశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిఖిలేశ్‌శర్మ ఆచార్యత్వంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో పండితులు శ్రీకాంత్ ఆచార్య త్వంలో శ్రీకాశివిశాలాక్షి అమ్మవారు శ్రీబ్రహ్మచారిణి రూపంలో దర్శనం ఇవ్వగా, రోజాకుంటలో వెలసిన శ్రీగణపతి నాగలింగేశ్వర వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీగాయత్రీ మాత అలంకరణలో దర్శనమి వ్వగా, నందమూరినగర్ కోదండ రామాలయంలో అమ్మ వారు గాయత్రీమాత, ఉప్పరిపేటలో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. పట్టణం లోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో వెలసిన శ్రీనిమిషాంబ దేవాలయంలో అమ్మవారికి శ్రీఆర్యక్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆయా రూపాల్లో ఉన్న జగదాంబకు అర్చకులు ఇష్టమైన నైవేద్యం సమర్పించగా, సంజీవనగర్ కోదండ రామాల యంలో శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి, శ్రీకాశీవిశాలాక్షి అమ్మ వార్లకు దాతలు ప్రత్యేక వస్త్రాలను తీసుకుని వచ్చారు. ఆలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలను ఏర్పాటు చేశారు.

## అహోబిలంలో వైభవంగా స్వాతి వేడుకలు

**స్వాతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ గంగుల**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం మైన అహోబిలంలో నరసింహా స్వామి జన్మ నక్షత్రం స్వాతి సంద ర్భంగా సోమవారం విశేష పూజలు వైభ వంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మూర్తులు శ్రీదేవి భూదేవి ప్రహ్లాద స్వాములను కొలువుంచి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. అలాగే క్షేత్రంలోని నవనారసింహ ఆలయాల్లో ప్రత్యేక అభిషేక అర్చనలు జరిపారు భక్తులు నల్లమల అటవీ ప్రాంతంలోని నవ నరసింహ స్వాములను దర్శించుకొని దిగువ అహోబిలంలో నిర్వహించిన స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. స్వాతిని పురస్కరించుకొని దాతలు క్షేత్రంలోని పలు ప్రాంతాల్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. దిగువ అహోబిలంలో రంగ మంటపంలో సుదర్శన హెూమం కార్యక్రమ ం నిర్వహించారు. ప్రత్యక్షంగా హెూమాన్ని తిలకించిన భక్తులు తన్మ యత్వంలో మునిగిపోయారు. భక్తుల గోవిందా నామ స్మరణల నడు మ కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తుల కు అందజేశారు. కార్యక్రమ ఏర్పాట్లను జిపిఎ సంపత్, ఓ ఎస్ డి శివప్రసాద్, ఏవో రంగరాజన్, కమ్యూనికేషన్ ఆఫీసర్ సేతురామన్ పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను దేవస్థానం ప్రధాన అర్చకు లు కేపీ వేణుగోపాల్, అర్చకులు నిర్వహించారు. ఆళ్లగడ్డ చుట్టుప క్కల పరిసర ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని ప్రాంతాల నుంచి తెల ంగాణ కర్ణాటక తమిళనాడుకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

**రెండు మాంగల్యములు సమర్పణ:** అహెూబిల లక్ష్మీ నరసింహ స్వామికి నవరాత్రుల్లో జరిగే స్వాతి రోజు జరిగే సుదర్శన హెూమం లో అమ్మవార్లకు శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు రెండు మాంగల్యములు సమర్పించారు. ఆళ్లగడ్డకు చెందిన అర్. శంకర్ రెడ్డి (రిటైర్డ్ లెక్చరర్



), లక్ష్మీనరసమ్మలు ఒక మాంగల్యమును, నంద్యాలకు చెందిన శ్రీ బాలాజీ స్కూల్ అధినేత .వెంకటస్వామి దంపతులు మరో మాంగల్య మును అర్చకులకు అందజేశారు. వీటి విలువ సుమారు ఐదు లక్షల రూపాయలు ఉంటుందని దేవస్థానం వారు తెలిపారు.

**హెూమగుండం సమర్పించిన భక్తులు :** తణుకు వాస్తవ్యులు సి శ్రీనివాస రావు, వనజ దంపతులుఇత్తడి, రాగితో చేయించిన సుదర్శన హెూమ గుండంస్వాతిసందర్భంగాఅర్చకులకు. అందజేశారు. హెూమగుండ ము విలువ రూ. 1.30 లక్షలు ఉంటుందని దాతలు తెలియజేశారు.

అహెూబిలంలో మాజీ ఎంపీగంగుల పూజలు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో సోమవారం మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పూజలు జరిపారు. ఆయనకు అహెూబిల దేవ స్థానం, మఠంప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఆయన ఎగువ అహెూబిలంలోని ఉగ్ర నరసిం హ స్వామి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించి పూజలు జరిపారు. అలాగే దిగువ అహెూబిలంలోని లక్ష్మీనరసింహస్వామి, అమృతవల్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపారు. దిగువ అహెూబిలంలో నిర్వహించిన స్వాతి వేడుకల్లో పాల్గొన్నారు. దేవస్థానం తరపున అర్చకులు గంగుల ప్రతాపరెడ్డిని ఆశీర్వదించి, సత్కరించి, జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి(వాసు), అమర్నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 848 అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

**శ్రీశైలం, మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.807 పీఎంసీలు కాగా సోమవారం సాయంత్రానికి 848 అడుగులకు చేరింది. జలాశయా నికి ఎటువంటి వరద ప్రవాహం లేకపోవడంతో పాటు ఎడమ గట్టు భూగర్భ విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేపట్టలేదు. బ్యాక్ వాట ర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 1,500 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,400 క్యూసెక్కు లు, హంద్రీనీవా సుజలా స్రవంతికి 1,560 క్యూసెక్కులు, మల్యాల కెసికి 337 క్యూసెక్కులు, ముచ్చుమురికి 490 క్యూసెక్కులు మొత్తం గా 6,486 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం డ్యాంలో 75.8020 టిఎంసీల నీరు నిల్వగా నమోదైంది.



## రెచ్చిపోయిన చైన్స్ స్నాచర్లు

**7 తులాల బంగారు నగలు అపహరణ**

**కర్నూలు, క్రైం మేజర్‌న్యూస్ :** గత కొంత కాలంగా నగర శివారు ప్రాంతాలలో మహిళల మెడలో ని చైన్లను లాక్కొని వెళ్లడం పరిపాటిగానే మారింది. చైన్లు మాత్రం రికవరీ కావడం లేదు.. దొంగలు దొరకడం లేదు.. మూడు నెలల కాలంలో మూడు, నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 10 చైన్ స్నాచింగ్లు జరిగాయి. అయిన దొంగలను గుర్తించడంలో పోలీసులు విఫలమౌతునే ఉన్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. నగరంలోని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామ క్రిష్ణ నగర్, కల్లూరు ఎస్టేట్ ప్రాంతాలలో చైన్స్ స్నాచర్లు రెచ్చిపోయి ఇద్దరు మహిళల మెడలో ఉన్న 7 తులాల బంగారు చైన్‌లను లాక్కెళ్లిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. శనివారం రాత్రి 7 గంటల ప్రాంతంలో స్థానిక రామక్రిష్ణనగర్ లో నివాసముంటున్న రూపాని సునీత ఆమె కూతురు సింధు కలిసి దగ్గర్లో ఉన్న కిరాణం అంగడికి వెళ్లి వస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్ పై వచ్చి సునీతను కిందికి పడేసి ఆమె మెడలో ఉన్న 4.5 తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు. చుట్టూ ప్రక్కల వారు మెల్కొనే లోపు వారు అక్కడి నుండి పరారైయ్యారు. అదే రోజు కల్లూరు ఎస్టేట్‌లో ఉన్న సాయిబాబా గుడి దగ్గర నివాసముం టున్న లక్ష్మీదేవి అనే మహిళా ఇంటి ముందే కొళాయి నీళ్లు పట్టుకుంటుండగా ఏదో మాట్లాడడా నికి వచ్చినట్లు ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్ పై ఆమె వద్దకు వచ్చి ఆమె మెడలో ఉన్న 2.5 తులాల బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు. ఇంట్లో ఉన్న ఆమె భర్త ,కుమారుడు బయటకు వచ్చేలోపే చైన్ స్నాచర్లు అక్కడి నుండి పరారు కావడంతో ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉండి పోయారు. ఈ విషయమై స్థానిక నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు బాధితులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని నాల్గవ పట్టణ సి.ఐ శంకరయ్య తెలిపారు. ప్రస్తుతం దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలు వీదులలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించారు. విగ్రహాల ను చూసేందుకు, పూజలు చేసేందుకు మహిళలు వస్తున్నారని విగ్రహాల వద్ద మరియు సాయంకా లం పూట పురవీధుల్లో పోలీసులు గస్తీని ముమ్మరం చేస్తే తప్పా చైన్స్‌స్నాచర్లను పట్టుకోవడం అసాధ్యమని తెలుస్తోంది. దీని పై జిల్లా ఎస్పీ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరీ..

## అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు సత్రం రామక్రిష్ణుడు, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ కన్వీనర్ వై. నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. కర్నూలు నగరంలో సోమవారం జిల్లా పరిషత్ మహాత్మగాంధీ విగ్రహం నుంచి చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతూ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజ్‌విహార్, అంబేద్కర్ భవన్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా టీడీపీ జిల్లా కార్యాలయం వరకు సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర బాబుకు మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రికి తరలించాలన్నారు. సైకో జగన్ పాలనతో రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రశాంతంగా బతకడం లేదన్నారు. ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలను ప్రశ్నించినందుకే ఈ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టు చేసిందని ఆరోపించారు. అరెస్టు చేసి 38 రోజులైనా ఇంతవరకు ఎందుకు ఎలాంటి ఆధారాలు సమర్పించలేదన్నారు. ఇది ఖచ్చితంగా కక్ష సాధింపు చర్య అన్నారు. టీడీపీ నాయకులు నాగరాజుయాదవ్, మల్లికార్జున, నంది మధు, మహేష్ గౌడ్, తిరుపాల్‌బాబు, అమర్నాథ్‌గౌడ్, రామక్రిష్ణ, నరసింహనాయుడు, యేసు, పాల్గొన్నారు.